సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,9 ఏప్రిల్ 2024


## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ప్రజలందరికి శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈఏడాది అంతా జిల్లా ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షిచారు.

ఈ పండుగను ప్రజలందరూ సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలియజేశారు.

## ప్రజలందరికీ విజయాలు చేకూరాలి


: ఎంపీ కోటగిరి శ్రీధర్



**దెందులూరు,మేజర్‌న్యూస్ :** క్రోధినామ సంవత్సరం ప్రజలందరికీ విజయాలు చేకూరడంతో పాటు సంపూర్ణ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు లభించాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. సోమవారం ఎంపీ కార్యాలయంలో ఆయన విడుదల చేసిన ప్రకటనలో కొత్త ఆశలకు కలలకు కృషికి నాంది పలికే శుభదినం ఉగాది అన్నారు. అందరితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ ఉగాది నూతన శోభనం తీసుకురావాలని ఎంపీ శ్రీధర్ ఆకాంక్షించారు.

# పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### -ఎన్నికలపై పోలీస్,సాయుధ దళాల అధికారులతో ఐజి సమీక్ష




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసిసోమవారంజిల్లాపోలీస్‌ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులు,సాయుధ దళాల అధికారులతో ఇప్పటి వరకు జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు గురించి సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి వివరించిన జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు అనిసరించి విధులు నిర్వహించాలి అనిఐజివెల్లడించారు.సమస్యాత్మక,అతి సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచి,చెడు నడత కలిగిన వ్యక్తులను బైండోవర్ చెయ్యాలి అని,పోలీస్ అధికారులుఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా,సమర్ధవంతంగావిధులు నిర్వహించడానికి తగిన సూచనలు,సలహాలు,ఆదేశాలుఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ఎస్పీ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి, నమోదు చెయ్యబడిన కేసుల గురించి, సీజ్ చెయ్యబడిన నగదు, అక్రమ మద్యం గురించి,చెక్‌పోస్ట్‌ల వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీలు గురించి,బైండోవర్ చెయ్యబడిన వారి గురించి, ఎన్నికలకు సంబందించిన ఇతర వివరాలను గురించి క్లుప్తంగా ఐజికి వివరించారు. అనంతరం ఐజి మాట్లాడుతూ పోలీస్ అధికారులు,సిబ్బంది నిష్పక్షపాతంగావ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమర్ధవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూప రాణి,ఏ.అర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్.ఎస్ శేఖర్,ఏలూరు,జంగారెడ్డిగూడెం,పోలవరంనూజివీడుసబ్ డివిజన్ పోలీస్‌అధికారులు,ఏ.అర్.అర్.ఐ,పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# మాణిక్యాలరావును అడుగడుగునా అడ్డుకున్నది బొలిశెట్టి కాదా?

### ఏ మొఖం పెట్టుకుని పని చేస్తారు..?

### -బిజెపి నాయకులను ప్రశ్నించిన డిప్యూటీ సీఎం 'కొట్టు'



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** 2014 నుంచి 2019 వరకు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఉన్న బిజెపి నాయకుడు పైడికొండల మాణిక్యాలరావు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకున్నది ప్రస్తుత జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కాదా..?అని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ బిజెపి నాయకులను సూటిగా ప్రశ్నించారు. అటువంటి బొలిశెట్టికి బిజెపి నాయకులు ఏ మొహం పెట్టుకొని పని చేస్తారని ఆయన నిలదీశారు. దీనికి సమాధానం చెప్పి తర్వాత బొలిశెట్టి కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మాజీ మంత్రి పైడికొండ మాణిక్యాలరావు కుటుంబాన్ని కలిసిన అనంతరం మంత్రి కొట్టు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కూటమి తరపున జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి నుంచి మున్సిపల్ చైర్మన్‌గా ఉండేవారన్నారు. అప్పటి జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజుతో బొలిశెట్టి కుమ్మక్కై మంత్రి పైడికొండలకు వ్యతిరేకంగా గ్రూపు రాజకీయాలు నడిపి ఆయనకు అడుగడుగునా అడ్డుపడి అభివృద్ధిని అడ్డుకోలేదా..?అని మంత్రి కొట్టు ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న పలుకుబడితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో మంత్రిగా పైడికొండల మాణిక్యాలరావు తాడేపల్లిగూడెం అభివృద్ధికి వివిధ ప్రాజెక్టులు తీసుకువచ్చేవారు అన్నారు. అయితే అవి రాకుండా బాపిరాజుతో కలిసి బొలిశెట్టి తాడేపల్లిగూడెం అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. స్థానిక గొల్లగూడెం సెంటర్లో దేశంలోనే మొట్టమొదటిసారిగా పూర్తి శీతల సదుపాయంతో సెంట్రల్లీ ఎయిర్ కండిషన్ రైతు బజార్ ఏర్పాటుకు మాణిక్యాలరావు కేంద్రం నుంచి తన పరిచయం ఉపయోగించి పెద్దఎత్తున నిధులు తీసుకొచ్చారు అన్నారు.అయితే ఆ పని కూడా జరగకుండా మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న ఆయన అడ్డుపడ్డారని మంత్రి కొట్టు వెల్లడించారు. ఆ కారణంగానే ఆ రైతు బజార్ మన రాష్ట్రం నుంచి హర్యానా రాష్ట్రానికి వెళ్లిపోయింది అన్నారు.

ఈ పాపం జనసేన అభ్యర్థి దే అన్నారు. మాణిక్యాలరావును బొలిశెట్టి ఇబ్బంది పెట్టిన విషయాలు వారికి తెలియవా అని నిలదీశారు. నిజంగా పార్టీ పట్ల అభిమానం, ఆత్మాభిమానం ఉన్న నాయకులు అయితే ముందుగా సమాధానం చెప్పి ఆ తర్వాత బిజెపి నాయకులు బొలిశెట్టి వెంట తిరగాలని మంత్రి కొట్టు డిమాండ్ చేశారు. అప్పడ వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం నాయుడు, కర్రి భాస్కరరావు పలువురు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి మేరి ప్రశాంతి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** శ్రీ క్రోధినామ సంవత్స రంలో మనలోని కోపం, ద్వేషాన్ని జయించి.ప్రేమ, సహనంతో ముందుకు సాగాలని కోరుకుంటూ వేప చెట్టుకు కొత్త చిగురు వచ్చినట్లు ఏలూరు జిల్లా వాసులు అందరి జీవితలలో కష్టాలు,నష్టాలు తొలగి పోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి కోరారు. ఈ శ్రీ క్రోధినామ సంవత్సరంలోసంతోషం నిండిపోవాలని కోరు కుంటూ జీవితంలోని కష్టాల చీకట్లు విరజిమ్మాలని ఈ కొత్త సంవత్సరంలో సంతోషపు వెలుగులు ఉండాలని కోరుకుంటూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.


## 16 మంది వాలంటీర్ల రాజీనామా



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక 16వ డివిజన్ అరుంధతి పేట 42 వ సచివాలయం కు చెందిన చెందిన 16 మంది సచివాలయ వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ వాలంటీర్ పదవికి రాజీనామా చేసి ఎమ్.ఎల్.ఏ.క్యాంప్ కార్యాలయానికి చేరి మాజీ ఉప ముఖ్య మంత్రి ఆళ్ల నానికి మద్దతు ప్రకటంచారు. ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న వాలంటీర్ సేవలపై చంద్రబాబు కక్ష్య పూరిత ధోరణి పై ప్రజలు ఎన్నికల్లో టి.డి.పి.కి వ్యతిరేకంగా ఓటు వెయ్యాలని ఆళ్ల నాని కోరారు. రాజీనామా చేసిన వాలంటీర్లు అంభిక, జగదీశ్, గౌరవాణి, పృధ్వి, రామలక్ష్మి, లావణ్య, భవాని, మౌనిక,అహరోన్,మహేష్, ముంతాజ్ భేగం, కార్పొరేటర్ జిజ్జవరపు విజయ నిర్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## టిడ్కో గృహాలు అందరికీ ఉచితమే

- నిమ్మల సూర్యకుమారి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** గత టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను అందరికీ ఎటువంటి రుణభారం లేకుండా ఉచితంగా అందించడం జరుగుతుందని నిమ్మల సూర్యకుమారి అన్నారు. పాలకొల్లు పట్టణ పదవ వార్డులో సోమవారం ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విజయాన్ని కాంక్షిస్తూ ఆమె టిడిపి జనసేన బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా గళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా గృహాలను ఉచితంగా ఇచ్చే బాధ్యతను ఎమ్మెల్యే రామానాయుడు తీసుకుంటారన్నారు. వచ్చే శ్రావణమాసం ఆగస్టులో అందరూ గృహప్రవేశాలు జరుగుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే నిమ్మలను గెలిపించాలని సూర్య కుమారి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ బుగ్గే ఆనంద్, బుగ్గే బాబురావు బుగ్గే రవికుమార్ ఎర్రం శెట్టి దుర్గాభవాని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షురాలు కర్నేన రోజారమణి రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి సమన్వయ కమిటీ సభ్యులు ,కర్నేన గౌరు నాయుడు,మండాధి అవినాష్ ,బోనం మునసబు, పాలకొల్లు పట్టణ జనసేన అధ్యక్షులు సిడగంసూరి, కార్యదర్శి దినేష్ కుమార్, బి లక్ష్మీనారాయణ,పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు దబ్బా ఎస్తేరు రాణి,కార్యదర్శి పెండ్యాల భవాని ,దేవగానుగుల వరలక్ష్మి, ఇంటి క్రాంతి ,తదితరులు పాల్గొన్నారు,


## జనసేనకి కైకలూరు సమన్వయకర్త బీవీ రావు రాజీనామా




**కైకలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక జనసేన నాయకులు కైకలూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి జనసేన సమన్వయకర్త బివి రావు, సోమవారం ఆయన కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి, జనసేన పార్టీ సభ్యత్వానికి, పార్టీలో గల పదవులకు స్థానిక జనసేన నాయకులతో కలిసి మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ పెట్టిన నాటినుండి,ఎన్నో ప్రయాసలు ఓర్చి, పార్టీకి వెన్నంటే ఉండి 2019 ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబడి సుమారు 11000 ఓట్లు పైచిలుకు సాధించినప్పటికీ, అప్పటినుండి పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ, కార్యకర్తలను కాపాడుకుంటూ, ఉన్న తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, స్థానిక ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా, బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాసును ప్రకటించడం,ఆపైఅధిష్టానంనుండిఎటువంటి సమాచారం కూడా ఇప్పటివరకు లేకపోవడంతో, నేను నాతో పాటు ఉన్నటువంటి, కార్యకర్తలు అయోమయ పరిస్థితికి వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్డీఏ కూటమి అభ్యర్థి సైతం స్థానిక జనసేన సమన్వయకర్తగా తనకు ఏ విధమైన సమాచారం ఇవ్వకుండా, స్థానికంగా ఎన్డీఏ కూటమి సమావేశాన్ని నిర్వహించడం సైతం, తనను తీవ్ర మనస్థాపానికి గురి చేసిందని, ఆయన బాధని వ్యక్తపరిచారు. ఆత్మాభిమానం కలిగిన బీసీలను నయవంచన చేస్తున్న ఎన్డీఏ కూటమి,బడుగుబలహీనవర్గాలకు ఆమడదూరంలో ఉంటుందని, ఈ సీట్ల సర్దుబాటుతో తేటతెల్లమైందని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైతం తమ రాజకీయ భవితవ్యాన్ని, చంద్రబాబు చేతిలో పెట్టారని, రాష్ట్రంలో కనీసం 25 సీట్లు కూడా తీసుకోలేని దుస్థితిలో జనసేన పార్టీ అధిష్టానం ఉన్నదని, ఇక బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు సైతం సర్దుబాటు చేసిన సీట్లలో ఏ విధమైన ప్రాధాన్యాన్ని ఎన్డీఏ ఇవ్వలేదని తెలిపారు. ప్రాథమిక సభ్యత్వానికి, ఆపార్టీలో గల పదవులకు మీడియా సమక్షంలో రాజీనామా చేసినట్లు తెలిపారు. జనసేన నాయకులు కోట విప్లవ ప్రసాద్, నాగనబోయిన విజయ్ కుమార్, శివ,వాసు, నాగరాజు, సాయి తదితరులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

## త్రాగునీటి అవసరాల కోసం కంట్రోల్ రూమ్

### -కంట్రోల్ రూమ్ నెంబర్: 08816-299616



**భీమవరం,మేజర్‌న్యూస్ :** వేసవి దృష్ట్యా త్రాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యల పరిష్కారానికి భీమవరం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా తాగునీటి ఇబ్బందులు వుంటే కంట్రోల్ నెంబర్‌కు08816-299616 సమాచారాన్ని అందించాలన్నారు. కంట్రోల్ రూమ్‌కు అందిన సమాచారం మేరకు ఆయా ప్రాంతాలకు సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందని తెలిపారు.ఈఅవకాశాన్నిజిల్లాప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆ ప్రకటనలో కోరారు.

## మళ్లీ సిఎంగా జగన్‌ను గెలిపించాలి

: ఆళ్లనాని,అశోక్ గౌడ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ఐక్య బి.సి.సంఘాలు,గౌడ సంఘాలు పూర్తిగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి మద్దతూగా నిలిచి మళ్ళీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ కృషి చెయ్యాలని రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షులు చలుమోలు అశోక్ గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం మాజీ ఉప ముఖ్య మంత్రి, ఏలూరు ఎమ్.ఎల్.ఏ క్యాంప్ కార్యాలయంలో ఆళ్ల నానిని చలుమోలు అశోక్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆళ్ల నాని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి బి.సి.ల పక్షపాతి అనిబి.సి.లకుతగుప్రాతినిధ్యం కల్పించారని, అందరూ రానున్న ఎన్నికల్లో సమిష్టి కృషితో భారీమెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లచింతలపూడి సర్పంచ్ బయగాని శ్రీమన్నారాయణ,ఉపాధ్యక్షులు బయగాని అంకాల రావు,వేముల రమేష్,కార్పొరేటర్ బత్తిన విజయకుమార్ తదితరులు ఉన్నారు.

# రూ.15లక్షల నగదు, 16 కిలోల బంగారం,31 కిలోల వెండి స్వాధీనం

### -సరైన పత్రాలతో నిర్ధారణ చేసుకొని తీసుకు వెళ్లాలి







**పెదపాడు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు, నేపథ్యంలో అక్రమ నగదు, మద్యము, ఉచిత సామాగ్రి పంపిణీని నిరోధించే నిమిత్తం 64-దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు,4 స్టాటిక్ సర్వైవలెన్స్ టీములను ఏర్పాటు చేయడమైనదనీ దెందులూరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు.

టీములు రోజు వారి తనిఖీల నిర్వహణలో భాగంగా సోమవారం స్టాటిక్ సర్వైవలెన్స్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వారు సంయుక్తంగా కలపర్రు టోల్ గేటు వద్ద ఒక వాహనములో రూ.15,52,300 నగదు,మరొక వాహనములో 16.528 కేజీల బంగారు ఆభరణాలు,31.042 కెజీల వెండిని సరియిన పత్రములు లేకుండ రవాణా చేయుచున్నారని గుర్తించి జప్తు చేయడమైనదన్నారు.

జప్తు చేసిన సొమ్ము,ఆభరణములను జిల్లా ఖజానా నందు జమ చేసే వాటి విరములను సంబంధిత అధికారులకు తెలియపరచ డమైనదన్నారు. రవాణాదారులు సరైన పత్రములను జిల్లా త్రిసభ్య కమిటీ వారికి సమర్పించిన వాటిని పరిశీలించి,నిర్ధారణ చేసుకొన్న పిదప సొమ్ముని,ఆభరణములను వారికి అందజేయుట జరుగుతుందని తెలిపారు.

# నావెంట వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటా

### ఎన్‌డిఏ అభ్యర్థి బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నన్ను నమ్మి కూటమితో నడిచిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం కిరాణా వర్తక సంఘం ఆవరణంలో సోమవారం బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి బిజెపి జనసేన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం తో స్థానిక వైసీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ పార్టీ మారే వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎవరు ఆ బెదిరింపులకు జంక వద్దని పిలుపునిచ్చారు. స్థానిక మంత్రి కొట్టు సత్యనారాయణ అవినీతి అనకొండగా మారిప్రజలనుఅడుగడుగునాబెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. పార్లమెంట్లో బిజెపి పార్టీని, అసెంబ్లీలో జనసేన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని కోరారు.

**వాలంటీర్లు కొమ్ము కాయొద్దు..** టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి వాలంటీర్లు వైసిపిపార్టీ కార్యకర్తలుగా ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారనివైఎస్ఆర్సిపికోసంపనిచేసేవారినిమేం ప్రశ్నిస్తున్నాం తప్ప వాలంటీర్లు అందరినీ ప్రశ్నించడం లేదని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి పేర్కొన్నారు.

**బాధ్యత మాది..** రాష్ట్రంలో కూటమి, దేశంలో బిజెపి అధికారం తధ్యమని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ,చంద్రబాబు నాయుడు పవన్‌కళ్యాణ్‌ల సారధ్యంలో రాష్ట్రం సుభిక్షంగాఉంటుందని ప్రజల విశ్వసిస్తున్నారన్నారు. దీనికి మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు బలంగా పనిచేసే ప్రజలమనోభావాలనుతెలుసుకొని ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు.

## శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ జాతర ఉత్సవంలో ఆళ్లనాని,కారుమూరి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కొత్తపేట,శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ జాతర ఉత్సవం ముగింపు ఊరేగింపు ప్రారంభం సందర్భంగా మాజీ ఉప ముఖ్య మంత్రి,ఏలూరు,ఎమ్.ఎల్.ఏ ఆళ్లనాని, ఏలూరు వై.ఎస్. ఆర్.సి.పి. ఏలూరు ఎమ్ పి.అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఎస్. ఎమ్.ఆర్ పెదబాబు,డిప్యూటీ మేయర్ గుడిదేశీ శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ పెద్దలు జనపరెడ్డి కృష్ణ, నక్క నాగేశ్వరావు, హంసాలా రాజ్రశ్వరి,పల్లెల సత్యనారాయణ, కొత్తపల్లి రాణి, వెల్లంకి రాజు, మంతరపు నాగేశ్వర రావు, వలపుల బుజ్జి, కార్పొరేటర్ పొలిమేర రాందాసు నాయకులకు ఘనంగా స్వాగతం పల్కగా, ఆలయ పూజారి మంత్రావాది రామకృష్ణ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
మంగళవారం
9 ఏప్రిల్ 2024


# స్వర్ణాంధ్ర అధ్యాపకునికి డాక్టరేట్

## అభినందించిన యాజమాన్యం



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్: మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యా సంస్థల ప్రొఫెసర్ సాక ఉమామహేశ్వరరావు కు డాక్టరేట్ లభించింది. బిగ్ డేటా క్లాసిఫికేషన్ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఆంధ్రయూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరావు డాక్టరేట్‌ను అందించారు. ఉమామహేశ్వరరావు సియస్‌సి విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా సంస్థ చైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్స్ సురేష్ కుమార్, పండరీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులుఅభినందించారు.

# కొప్పర్రులో ముదునూరి ఎన్నికల ప్రచారం



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ :**స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా కొప్పర్రు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ తీసుకువచ్చామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం మండలంలోని కొప్పర్రు గ్రామంలో ప్రజా ఆశీర్వాద ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సులభతారం కోసం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్ర, హెల్త్ క్లినిక్ తీసుకొచ్చామని,పక్కనే సుమారు రూ.332 కోట్లతో ఆక్వా యూనివర్సటీ నిర్మిస్తున్నామన్నారు.ఎన్ని ప్రలోభాలు పెట్టినా ప్రజలందరి ఆశీర్వాదంతో ప్రజలందరికీ మంచి చేస్తూ,ప్రజా శ్రేయస్సు కోసమే పని చేసామని ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో పాటు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోలిశెట్టి గోపీనాథ్, గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి, మాజీ సర్పంచ్ చిన్నమిల్లి బాబులు, వైస్ ప్రెసిడెంట్ అందే కవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 239 ఆర్‌బికెల ద్వారా రబీ ధాన్యం కొనుగోలు

## -జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి వెల్లడి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యం సేకరణకు జిల్లాలో 239 రైతు భరోసా కేంద్రాలు గుర్తించామ జిల్లా జాయిట్ కలక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి ధాన్యం కొనుగోలు కేంద్రాల కార్యాచరణ ప్రారంప్రారంభం పై పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ లో రైతులు పండిస్తున్న ధాన్యం సేకరణకు 239 రైతు భరోసా కేంద్రాలను గుర్తించి ఈ నెల 6వ తేదీ నుంచి కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో రబీ సీజన్లో 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయబడిందని దీని ద్వారా 3.12 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి కాగలదని అంచనా వేశామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ముందుగా 2.40 లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడానికి నిశ్చియించామని తెలిపారు. జిల్లాలో 27 మండలాల్లో సుమారు 21 మండలాల్లో వరిసాగు ఎక్కువగా ఉందని ఇందులో నాలుగు మండలాలైన భీమడోలు, ఉంగుటూరు, దెందులూరు,నిడమర్రు మండలాల నుంచి ధాన్యం ఎక్కువ ఉత్పత్తి వస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి 77లక్షలు గోనే సంచులు అవసరం అవుతాయని అంచనా వేశామని ఇందులో 40 లక్షలు గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం రబీ సీజన్ కు పండిన ధాన్యానికి గ్రేడ్ ఏ రకానికి క్వింటాలు రూ.2,203లు సాధారణ రకానికి క్వింటానికి రూ. 2,183లు కనీస మద్దతు ధర ఎఫ్ఐసి నిర్ణయించారని తెలిపారు. ఎంపిక కాబడిన జిల్లాలోని తమకు దగ్గరగావున్న రైస్ మిల్లులకు తరలించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డిఎం మంజూ భార్గవి పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

## -ఏలూరు నియోజకవర్గ అభ్యర్థిగా బండి వెంకటేశ్వరరావు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనము నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఇండియా కూటమి తరఫున సిపిఐ నుండి బండి వెంకటేశ్వరరావును ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా పరిచయం అనంతరం అక్కినేని వనజ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత విశ్వాసాల పట్ల విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పనిచేస్తుందని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ గెలిచిన చరిత్ర ఉన్నదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరారు.బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా,ఏలూరు నియోజకవర్గంలో అనేక పోరాటాలు చేసామన్నారు. కార్మికుల పక్షాన,వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి పరిష్కారం చేశామన్నారు. తనను సిపిఐ రాష్ట్ర సమితి,ఏలూరు జిల్లా సమితి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామోహనరావు,సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,సిపిఎం నగర కార్యదర్శి ఈకిషోర్,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వరకశ్యామల,మన్నవ యామిని, కాంగ్రెస్ నాయకులు దండు బోయిన చంద్రశేఖర్,మూర్తి,పాల్గొన్నారు.

## రుస్తుంబాదలో మన కోసం మన నాయకర్



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని రుస్తుం బాధ గ్రామంలో కార్యక్రమంటీడీపీ,బీజేపీపార్టీలుబలపరిచిన జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం జరిగినఈకార్యక్రమంలో ప్రజల నుండి అనేక సమస్యలపై వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కలవకొలను తాతాజీ, జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు,వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, తోట నాని, పులి భుజంగరావు, పోలిశెట్టి నళిని,అంబటి అరుణ.పిప్పల సుప్రజ, యడ్లపల్లి మహేష్, బెల్లంకొండ రాంబాబు, పసుపులేటి అభి, గణేశ్న శ్రీరామ్, యడ్లపల్లి వెంకన్న, మండా శ్రీను, కాకుమళ్ళ బాబీ, యడ్లపల్లి నూతన ప్రసాద్, నక్కా ఆనందబాబు, పులి శ్రీనివాసు, మండా సాయి మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు,జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు శిక్షణా కార్యక్రమం




**ఏలూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాటులు చురుగ్గా సాగుతున్నాయని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎమ్.ముక్కంటి చెప్పారు.సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయములో ఈ.వి.ఎమ్. కమిషనింగ్ చేయుటకు అనగా పోలింగ్ పార్టీలకు పోలింగుకు వీలుగా ఈ వి ఎమ్ లు ఏర్పాటు చేయుటపై 22 సెక్టర్ అధికార్లకుశిక్షణ అందించారు.ఈసంధర్బంగా ఆయన మాట్లాడ ంతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, ఏలూరు వారిఆదేశాల మేరకుఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నయన్నారు. వీటిలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు,పోలింగ్ సామాగ్రి ఏర్పాట్లు జరుగుతున్నయన్నారు. ఇందులో భాగంగా కంట్రోల్ యూనిటీ,బ్యాటరీ యూనిట్ మరియు వివి ప్యాడ్‌లపై అవగాహనా కల్పించామన్నారు.ఈశిక్షణ కార్యక్రమాలలో 22సెక్టారు అధికార్లకు,ఉద్యోగులు,అడిషనల్ మునిసిపల్ కమీష నర్, తహసిల్దార్, ఏలూరు అర్బన్, నియోజవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## పదవికి రాజీనామా చేసిన సచివాలయ వాలంటీర్లు

### ఆళ్లనానికి మద్దతు తెలిపిన వాలంటీర్లు



ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న సోమవారం నాడు 16వ డివిజన్ అరుంధతి పేట 42 వ సచివాలయంకు చెందిన చెందిన 16 మంది సచివాలయ వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ వాలంటీర్ పదవికి రాజీనామా చేసి ఎమ్.ఎల్.ఏ. క్యాంప్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్య మంత్రి ఆళ్ల నానికి మద్దతూ ప్రకటంచారు. ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న వాలంటీర్ సేవలపై చంద్రబాబు కక్ష్య పూరిత ధోరణి పై ప్రజలు ఎన్నికల్లో టి.డి.పి.కి వ్యతిరేక ఓటు వెయ్యాలని ఆళ్ల నాని కోరారు. రాజీనామా చేసిన వాలంటీర్లు అంభిక, జగదీశ్, గౌరవాణి, పృద్వి,రామలక్ష్మి,లావణ్య,భవాని, మౌనిక, అహరోన్, మహేష్, ముంతాజ్ భేగం ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జిజ్జవరపు విజయ నిర్మల రమేష్ మొదలగుకోలా భాస్కరరావు, మీడియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

# కొత్తూరు జూటు మిల్లు మూసివేతను నిరసిస్తూ ధర్నా





## సంఘీభావం తెలిపిన ఎన్‌డిఏ అభ్యర్థి బడేటి చంటి

**ఏలూరు,మేజర్‌న్యూస్:**యాజమాన్యం తన ఒంటెద్దు పోకడలకు స్వస్థిచెప్పి కొత్తూరు జ్యూట్‌మిల్లును కొనసాగిస్తూ వేలాది మంది కార్మికులకు ఆసరాగా నిలవాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి డిమాండ్ చేశారు. మూసివేసిన పెదపాడు మండలం కొత్తూరు జ్యూట్‌మిల్లును తెరిపించాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మిల్లువద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలుపుతూ బడేటి చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు జ్యూట్‌మిల్లు కార్మికుల చేసే న్యాయ పోరాటానికి తమ పూర్తిమద్దతుంటుందన్నారు. జ్యూట్‌మిల్లు మూసివేత విషయంలో ఎమ్మెల్యే ఆళ్ళ నాని జోక్యం చేసుకొని, ప్రభుత్వపరంగా చేయూతనందిస్తామని హామీ ఇవ్వాలని బడేటి చంటి డిమాండ్ చేశారు. పన్నులు, కరెంట్ బకాయిల అంశం ప్రభుత్వపరిధిలో ఉంటుంది కాబట్టీ ఈ విషయాలపై ప్రభుత్వం రాతపూర్వక హామీ ఇస్తే మిల్లును నడిపేందుకు యాజమాన్యం ముందుకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఆ దిశగా కృషిచేయాలన్నారు. ఏలూరు జ్యూట్‌మిల్లు మూసివేత వలన వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఇప్పుడు కొత్తూరు జ్యూట్‌మిల్లును కూడా మూసివేస్తే ఎంతోమంది ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. టిఎన్‌టియూసి అధ్యక్షులు కోలపల్లి ఉమాశంఖర్, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సీఐటీయూ ఏలూరు నగర కార్యదర్శి వీరంకి సాయిలు మాట్లాడుతూ కొత్తూరు జ్యూట్‌మిల్లును చట్ట విరుద్ధంగా మూసివేయడాన్ని ఖండించారు. అప్రజాస్వామిక పద్దతిలో మిల్లును మూసివేసిన యాజమాన్యంపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంఘాల నేతలు జగన్నాధం, కాకర్ల అప్పారావు, నాగేశ్వరరావు, సూరిబాబు, శ్రీనివాస్, నాని, క్రాంతి పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు ఎన్నికల ప్రచారం

## బైక్ ర్యాలీ ప్రారంభించిన కరాటం రాంబాబు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలో పోలవరంనియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి బలపర్చిన జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు సోమవారం లక్ష్మీపురం, దర్భ గూడెం, జీలుగుమిల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీని కరాటం రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పోలవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో రహదారులను అభివృద్ధి చేస్తానని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తానని ఆయన అన్నారు. పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితులకు తాను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.తొలిత లక్ష్మీపురం లో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, మండల అధ్యక్షులు పసుపులేటి రాము,టిడిపి సీనియర్ నాయకురాలు గంగిరెడ్ల మేఘాలాదేవి, అక్కి శెట్టి బలరాం,బుడిపుటి చిరంజీవి,జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భాష్యంలో ఘనంగా ఉగాది వేడుకలు



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**భాష్యం పాఠశాలలో సోమవారం నాడు ముందస్తు ఉగాది వేడుకలను విద్యార్థులు ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారని ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తులలో ఆడి పాడి అలరించారు. ఉగాది అంటేనే అందరికీ గుర్తొచ్చేది వేప పూత, మామిడి పిందెలు ,కోయిల కుహు కుహులు.విద్యార్థులంతా పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి వేప చెట్టు నుండి వేపపూతను ,మామిడి కాయలను సేకరిస్తూ అల్లరి చేశారు. అనంతరం షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడిని అందరూ కలిసి ఆరగించి పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన హాస్యపు అల్లరి అందరినీ అలరించింది.ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు మాట్లాడుతూ ప్రకృతిని పులకరింప చేసేదే చైత్రం ఈ చైత్రమాసంలోని ఉగాది పండుగ మన అందరి జీవితాల్లో కొత్త ఉత్సాహం నింపుతూ షడ్రుచుల సమ్మేళనంలా మనందరి జీవితం అర్థవంతంగా అనుభవాల సారాలతో బంధాలు పదిలంగా కలకాలం ఉండాలని కోరుకుంటూ ఉగాది పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి అనుభవానికి ప్రతీక అంటూ ఉగాది పండుగ ఉగాది పచ్చడి విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ శ్రీమన్నారాయణ , చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది ఉత్సవ వేడుకలు



**ఏలూరుఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:**ఏలూరు స్థానిక ఆర్ఆర్ పేటలో ఉన్న శ్రీ శర్వాణి విద్యాసంస్థల్లో ఉగాది ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని ప్రధాన ఉపాధ్యాయురాలు సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగువారి మొదటి పండగ ఉగాది, అంటూ ఉగాది పచ్చడి ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేస్తూ ఇది తినడం వలన శారీరిక దోషాలను దివ్య ఔషధంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో శ్రీ శర్వాణి విద్యాసంస్థల డైరెక్టర్ మదన్ మోహన్ రాజు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై ఏలూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లు చొరవ చూపాలి

### ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఏలూరు రోడ్ పార్టీ కార్యాలయం నందు త్రాగునీటి సమస్య మీద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది తక్కువ వర్షపాతం వలన త్రాగునీటి సమస్య ఉత్పన్నమైనదని, దీనిపై ప్రభుత్వం స్పందించి ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి ఈ నెల 6వ తేదీ నుండి కృష్ణ, ఏలూరు జిల్లా ప్రాంతాలకు 10 రోజులపాటు నీటిని విడుదల చేయాలని సిఫార్సు చేయగా ,ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ అధికారులు మాత్రం బేకాతరు చేస్తూ సర్పంచ్ లను బెదిరించి గ్రామానికి 3కి.మీ దూరంలో మోటార్లు పెట్టి తోడుకోవాలని ఇబ్బందికి గురిచేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు సంప్రదించగా సరిఅయ్యిన సమాదానం ఇవ్వక పోవటమే కాకుండా బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నారని, జిల్లాలో శివారునున్నా కైకలూరు నియోజకవర్గమును ఇవ్వవలిసిన నీటిని అందించి నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చాలని గౌరవ ఏలూరు,కృష్ణా జిల్లాల కలెక్టర్‌కు ప్రత్యేక విన్నపమును తెలియజేశారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి



**కలిదిండి, మేజర్‌న్యూస్:** కలిదిండి మండలం పెదలంక పంచాయతీ వెలమపేట గ్రామంలో తెలుగుదేశం జనసేన పార్టీ బలపరిచిన బిజెపి పార్టీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఎన్నికల గుర్తు" కమలం" జనసేన బిజెపి పార్టీల బలపరిచిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ఎన్నికల గుర్తు "సైకిల్" తమ అమూల్యమైన ఓట్లను రెండు గుర్తులకు వేసి గెలిపించమని ఇంటింటి ప్రచారంలో పాల్గొని కరపత్రాలు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు లంకా రత్నారావు. తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దం భోగేశ్వరరావు . దున్న భోగేశ్వరరావు ఎండి వలి కొట్టి రాంబాబు ఆకుల రామచంద్రరావు అక్కల వెంకటాచలం. దుగ్గిరాల చంద్రశేఖర్ ముద్దం బులి వెంకన్న ముద్దం వీరాస్వామి. ముద్దం రంగారావు.దుగ్గిరాలస్వామి. దుగ్గిరాల గోపి. ముద్దంసతీష్. దున్న శ్రీనివాసరావు.. కొల్లాటి సత్యనారాయణ నక్క శ్రీను నగుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## వల కార్మికులకి అండదండలు..

### ఎన్డీఏ అభ్యర్థి కామినేని



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండల పరిధిలోని మండల కేంద్రం శివారు గల సిఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు, సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ భలే యేసురాజు ఆధ్వర్యంలో, వల కార్మికులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వల కార్మికులు తమ పరిస్థితులను వివరిస్తూ రాష్ట్రంలో చేపలు, రొయ్యలు రైతులు తీవ్ర సంక్షోభంతో బాధపడుతున్నారని ,వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు విపరీతంగా పెరగడంతో రొయ్యలు సాగు సంక్షోభంలో పడిందని అందువలన తమకు ఉపాధి కోల్పోయాం అని తమ బాధని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కరెంటు చార్జీలు తగ్గించి, ఆక్వా రైతులను ఆదుకుంటామని అలాగే వల కూలీలకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కొల్లేరు గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.